## పోలీస్ ప్రజావాణికి మూడు ఫిర్యాదులు



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, నవంబర్ 20 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మూడు ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను ఆయా ప్రాంతాల్లో పోలీస్ అధికారులకు తెలియజేసి పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. సమస్యలపై ప్రజావాణి ద్వారా వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో భూ తగాదాలకు సంబంధించిన రెండు ఫిర్యాదులు, ఫ్యామిలీ తగాదాలకు సంబంధించిన ఒక ఫిర్యాదు అందినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

## పరిశుభ్రత పాటిస్తేనే మంచి ఆరోగ్యం

బిజినపల్లి, నవంబర్ 20 : ప్రతిఒక్కరూ ఆహార, వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాలెం గ్రామంలో కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆహార, వ్యక్తిగత పరిశుభ్రతపై జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో వంటచేసే మహిళా సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార పరిశుభ్రత ప్రాముఖ్యత ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జ్యోత్స్న మాట్లాడుతూ వంట చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటించాల్సిన నియమాలను వివరించారు. కార్యక్రమంలో చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ చైతన్య, వంట చేసే సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సత్యనారాయణ స్వామి వ్రతాలు

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 20 : భగవాన్ సత్యసాయిబాబా 98వ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం నుంచి జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో మంగళవారం ఉదయం 10.30గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ ప్రకటనలో తెలిపారు. బ్రాహ్మణులచే వేద మంత్రోచ్ఛరణాల మధ్య శాస్త్రోక్తంగా వ్రతాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాల్గొనే భక్తులు వ్రతానికి కావల్సిన పూజాసామగ్రిని తమవెంట తెచ్చుకోవాలన్నారు. అనంతరం పాల్గొన్న భక్తులందరికి వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలతో పాటు భోజన వసతి ఉందన్నారు. పాల్గొనే భక్తులు మరిన్ని వివరాలకు 9441303182కు సంప్రదించాలని కోరారు.

# ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

బిజినేపల్లి, నవంబర్ 20 : మండలంలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం ఊపందుకున్నది. మండలంలో కారుగుర్తుకు ఓటు వేయాలంటూ సోమవారం ప్రచారం నిర్వహించారు. మండలంలో గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. గత 60ఏండ్లలో చేయని అభివృద్ధిని కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో ప్రజలకు చేసి చూపించమని గుర్తు చేశారు. పేదప్రజల కోసం దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో ఎన్నో పథకాలను అందుబాటులోకి తెచ్చి అమలు చేసిందన్నారు. కాబట్టి మూడోసారి మర్రి జనార్దన్‌రెడ్డి గెలుపు కోసం కారు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ప్రతి గ్రామం,తండాలో ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ప్రతిఇంటికీ ఏదో ఒక రకమైన సంక్షేమఫలం అందాయని చెప్పుకొచ్చారు. ఎన్నికల అనంతరం మరిన్ని సంక్షేమ పథకాలను అందించనున్నట్లు తెలిపారు.



బిజినేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

**తిమ్మాజిపేటలో..**

తిమ్మాజిపేట, నవంబర్ 20 : మండలంలో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మండలంలో సోమవారం అన్ని గ్రామాల్లో నాయకులు ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పాటు నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి చేసిన కార్యక్రమాలు వివరిస్తూ, బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే సీఎం కేసీఆర్ అమలుచేసే కార్యక్రమాలను తెలుపుతున్నారు. రైతుబంధు, ఆసరాపింఛన్ల పెంపు, పేదలకు ఉచితబీమా, రూ.400 సిలిండర్, మహిళలకు ఆర్థికభరోసా తదితర పథకాలను తెలియజేశారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.కాగాఇప్పలపల్లి గ్రామానికి చెందిన కొత్తగాఓటు హక్కు పొందిన యువకులు బీఆర్ఎస్ చేరారు. సోమవారం రాత్రి గుమ్మకొండ జరిగిన కార్యక్రమంలో దాదాపు వంద మంది యువకులు ఎమ్మెల్యే మర్రి సోదరుడు వెంకట్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు వేసి ఆయన స్వాగతం పలికారు.



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో వెంకట్‌రెడ్డి

**తాడూరులో..**

తాడూరు, నవంబర్ 20 : మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ రైతుల అభివృద్ధే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ముఖ్యంగా రైతులు పండించిన గిట్టుబాటు ధరకు మద్దతు ధర, రైతుల వ్యవసాయానికి 24గంటల పాటు విద్యుత్, రైతులు మూడు పంటలు పండించుకోడానికి కేఎల్ఐ కాల్వల ద్వారా ఆయాగ్రామాల్లోని చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు నింపడంతో మూడుపంటలు పుష్కలంగా పండుతున్నాయని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణమ్మ, కొండల్‌రావు, తిరుపతిరావు, శ్రీశైలం, లక్ష్మయ్య, పరశురాములు, శంకర్, మద్దిలేటి పాల్గొన్నారు.



ఎంగంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

**రేపు మర్రి ప్రచారం**

తిమ్మాజిపేట, నవంబర్ 20 : మండలంలో బుధవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రచారంలో పాల్గొంటారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ ప్రకటనలో తెలిపారు. మండలంలో 9 గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారన్నారు. ఉదయం చేగుంట, గొరిట, బాజీపూర్, గుమ్మకొండ, అప్పాజిపల్లిలో, సాయత్రం బావాజీపల్లి, కోడుపర్తి, వెంకాయపల్లి, పోతిరెడ్డిపల్లిలో ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు.

# ఇంటివద్ద ఓటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, నవంబర్ 20 : హోం ఓ టింగ్ నిస్వార్థంగా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి ఉ దయ్‌కుమార్ అన్నారు. సోమవారం సా యంత్రం ఐడీవోసీ కార్యాలయంలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట రిటర్నింగ్ అధికారులతో ఇంటివద్ద ఓటింగ్‌పై కలెక్టర్ ఉదయ్‌కుమార్ చర్చించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ తేదీల్లో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో ఈ నెలా 21, 22 తేదీల్లో అచ్చంపేట నియోజకవర్గంలో ఈనెల 23,25 తేదీల్లో నిర్వహి ంచే హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అ చ్చంపేట నియోజకవర్గంలో 136 మంది కొ ల్లాపూర్ నియోజకవర్గంలో 68 మంది నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 33 మంది ఓ టర్లు హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకుంటారన్నారు. హోమ్ ఓటింగ్ నిర్వహించే ప్రాంతాల వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఒక్కో నియోజకవర్గంలో మూడు రూట్లలో 3 బృందాలు గా ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా త ప్పనిసరిగా రాజకీయ పార్టీలకు సమాచారం అందజేసి వారి సమక్షంలో హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలన్నారు.



ఖర్చుల వివరాలను తనిఖీ చేస్తున్న అధికారులు

**ఖర్చుల వివరాలు అందజేయాలి**

నాగర్‌కర్నూల్, నవంబర్ 20 : శాసనసభ సాధారణ ఎన్నికల్లో ప్రతీఅభ్యర్థి ఎన్నికల వివరాలను భారత ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం తనిఖీలు చేయించుకోవాల్సి ఉంటుందని జిల్లా వ్యయ పరిశీలకుడు బేరారాం చౌదరి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుల రసీదులు నమోదుపై అకౌంటింగ్ బృందాలతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాసనసభ సాధారణ ఎన్నికల సమయంలో పోటీలో ఉండే అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నమోదు చేయాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు అభ్యర్థి ఖాతాల వివరాలను తప్పనిసరిగా తనిఖీలు చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ వేసినప్పటి నుంచి అభ్యర్థి ఎన్నికల కోసం చేసే ఖర్చులకు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ద్వారానే చెల్లింపులు జరగాలని సూచించారు. అందులో నుంచి మాత్రమే ఎన్నికల ఖర్చులు చేయాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794